# PravasiBharatiyaSamman Awards-2021

January 09, 2021

# ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కారాలు-2021

జనవరి 09, 2021

ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కారం (పీబీఎస్ఏ) అనేది విదేశాల్లోని భారతీయులకు ప్రదానం చేసే అత్యున్నత సన్మానం. ప్రవాస భారతీయులు, భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు లేదా ప్రవాస భారతీయులు లేదా భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు స్థాపించిన అలాగే నిర్వహిస్తున్న కంపెనీ/సంస్థలకు భారత్ మరియు విదేశాలు రెండింటిలోనూ ఆయా వ్యక్తులు లేదా సంస్థలు సాధించిన అసాధారణ విజయాలకు గుర్తింపుగా, ప్రవాసీ భారతీయ దివస్ కన్వెన్షన్‌లో భాగంగా గౌరవనీయ భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ పీబీఎస్ఏను ప్రదానం చేస్తారు.

16వ విడత ప్రవాసీ భారతీయ దివస్ (పీబీడీ) కన్వెన్షన్ 9 జనవరి 2021న వర్చువల్‌గా జరిగింది. పీబీడీ కన్వెన్షన్ సందర్భంగా ప్రవాసీ భారతీయ దివస్ వేడుకల ముగింపు సెషన్‌లో గౌరవనీయ రాష్ట్రపతి ఈ ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కారాలను ప్రదానం చేశారు.

గౌరవనీయ ఉప రాష్ట్రపతి చైర్మన్‌గా మరియు గౌరవనీయ విదేశీ వ్యవహారాల మంత్రి వైస్ చైర్మన్‌గా అలాగే వివిధ రంగాలకు చెందిన ఇతర ప్రముఖ సభ్యులతో కూడిన జ్యూరీ మరియు అవార్డుల కమిటీ, ఈ ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులు – 2021కి సంబంధించిన నామినేషన్లను పరిశీలించి, పురస్కార గ్రహీతలను ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. విభిన్న రంగాల్లో ప్రవాసీయులు సాధించిన ఉత్తేజకరమైన సమర్థతలకు ఈ పురస్కార గ్రహీతలు తార్కాణంగా నిలిచారు. ఈ పురస్కార గ్రహీతల్లో మొట్టమొదటిసారిగా అనేక దేశాలకు ప్రాతినిధ్యం లభించింది. యూఎస్-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య ఫోరమ్ ప్రెసిడెంట్ మరియు సీఈఓ, ఈ అవార్డు గ్రహీతల్లో ఒకరైన డా ముకేశ్ అఘీ, పురస్కార గ్రహీతల తరఫున స్వీకరణ ప్రసంగం చేశారు.

**పురస్కార గ్రహీతల జాబితా ఇది:**

| క్రమ సంఖ్య | పేరు | దేశం | రంగం |
|---|---|---|---|
| 1 | ఎన్‌జీఓ కల్చరల్ డైవర్సిటీ ఫర్ పీస్‌ఫుల్ ఫ్యూచర్ | ఆర్మేనియా | భారతీయ సంస్కృతిని ప్రోత్సహించడం |

| | | | |
|---|---|---|---|
| 2 | డా. రజని చంద్ర డి’మెలో | అజర్‌బైజాన్ | వైద్యం |
| 3 | శ్రీ బాబూరాజన్ వావా కల్లుపరాంబిల్ గోపాలన్ | బహ్రెయిన్ | సంఘ సేవ |
| 4 | శ్రీమతి జమాల్ అహ్మద్ | బోట్స్వానా | వ్యాపారం |
| 5 | శ్రీ జానకిరామన్ రవికుమార్ | కామెరూన్ | భారత్‌తో సన్నిహిత సంబంధాలు |
| 6 | గౌరవనీయ శ్రీ యూజీన్ రుగ్గెనాథ్ | కురకావో (నెదర్లాండ్స్) | ప్రజా సేవ |
| 7 | శ్రీ దేబాషిశ్ చౌదరి | చెక్ రిపబ్లిక్ | కళలు మరియు సంస్కృతి |
| 8 | శ్రీ మహమ్మద్ హుస్సేన్ హసనాలీ సర్దార్‌వాలా | ఇథియోపియా | వ్యాపారం |
| 9 | సాయి ప్రేమ ఫౌండేషన్ | ఫిజి | సంఘ సేవ |
| 10 | డా. బాలసుబ్రమణియన్ రమణి | జర్మనీ | విద్య |
| 11 | శ్రీ లాల్ లోకుమాల్ చెల్లారామ్ | హాంకాంగ్ | సంఘ సేవ |
| 12 | డా. (ప్రొఫెసర్) మురళీధర్ మిర్యాల | జపాన్ | సైన్స్ & టెక్నాలజీ |
| 13 | శ్రీ రాజీవ్ షా | జపాన్ | విద్య |

| | | | |
|---|---|---|---|
| 14 | శ్రీ సలీల్ పాణిగ్రాహి | మాల్దీవులు | పర్యాటకం |
| 15 | డా. రవి ప్రకాశ్ సింగ్ | మెక్సికో | సైన్స్ & టెక్నాలజీ |
| 16 | గౌరవనీయ Ms. ప్రియాంక రాధాకృష్ణన్ | న్యూజిలాండ్ | ప్రజా సేవ |
| 17 | ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ (ఐసీఏ) | నైజీరియా | సంఘు సేవ |
| 18 | డా. మోహన్ థామస్ లాజరస్ పకలోమట్టం | ఖతార్ | వైద్యం |
| 19 | శ్రీ జీన్ రెజిస్ రామ్‌సామి | రూనియన్ (ఫ్రాన్స్) | మీడియా & సంఘు సేవ |
| 20 | శ్రీ సిద్ధిక్ అహ్మద్ | సౌదీ అరేబియా | వ్యాపారం |
| 21 | డా. అనిల్ కుమార్ ఛోటాలాల్ మిథాని | సూడాన్ | వైద్యం |
| 22 | గౌరవనీయ శ్రీ చంద్రికా పెర్సాద్ సంతోక్షి | సురినామ్ | ప్రజా సేవ |
| 23 | డా. శాచి గురుమాయూన్ | స్విట్జర్లాండ్ | బయోటెక్ అగ్రోనమీ |
| 24 | శ్రీ వాసుదేవ్ తికమ్‌దాస్ పుర్స్వాని | థాయ్‌లాండ్ | వ్యాపారం |
| 25 | శ్రీ రేషమ్ సింగ్ సంధు | యూకే | ప్రజా సేవ |

| | | | |
|---|---|---|---|
| 26 | శ్రీ అరవింద్ ఫుకాన్ | యూఎస్ఏ | పర్యావరణ సాంకేతికత |
| 27 | Ms. నీలు గుప్తా | యూఎస్ఏ | భారతీయ సంస్కృతిని ప్రోత్సహించడం |
| 28 | ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఎన్‌వై, ఎన్‌జే & సీటీ | యూఎస్ఏ | సంఘ సేవ |
| 29 | డా. సుధాకర్ జొన్నలగడ్డ | యూఎస్ఏ | వైద్యం |
| 30 | డా. ముకేశ్ అఘీ | యూఎస్ఏ/సింగపూర్ | వ్యాపారం |

**న్యూఢిల్లీ**

**జనవరి 09, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.